- లష్కరే మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది హతం
- ఏఆర్ రెహమాన్‌కు స్వల్ప అస్వస్థత
- మంగళూరులో 75 కోట్ల డ్రగ్స్ పట్టివేత
- అమెరికాలో టోర్నడోలు.. 35 మంది మృతి
- చంద్రయాన్-5కి కేంద్రం గ్రీన్‌సిగ్నల్

-లోపలి పేజీల్లో...



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 17.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 261 ‖ వెల (Price) రూ.6.50 | తదియ


సోమవారం, సూర్యోదయం: 6-23, సూర్యాస్తమయం: 6-26. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ రాత్రి 7-33 వరకు. నక్షత్రం: చిత్త పగలు 2-46 వరకు. వర్జ్యం: రాత్రి 9-05 నుంచి రాత్రి 10-54 వరకు. రాహుకాలం: ఉదయం 7-53 నుంచి ఉదయం 9-24 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 7-34 నుంచి ఉదయం 9-22 వరకు. ఉత్తరాభాద్ర కార్తె, సంకష్టహర చతుర్థి చంద్ర దర్శనం రాత్రి 8-57 గంటలకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## మరో రెండు రోజుల్లో..

భూమ్మీదకు తిరిగి రానున్న సునీతా విలియమ్స్

ఐఎస్ఎస్‌లోకి కొత్త వ్యోమగాముల అడుగులు

9 నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, విల్‌మోర్‌లు భూమికి తిరిగివచ్చే ప్రయాణం ఖరారైంది. ఐఎస్ఎస్, స్పేస్ఎక్స్ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం విజయవంతం కావడంతో వారి రాకకు మార్గం సుగమమైంది. › 7



## నీళ్లన్నీ దోచేశాక టెలిమెట్రీలా?

ఏపీ జలదోపిడీని ఆపలేక చేతులెత్తేసిన సర్కార్

నష్టం జరిగాక టెలిమెట్రీ ఏర్పాటుపై ప్రగల్భాలు

శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లన్నీ ఖాళీ అయ్యే వరకు నిర్లక్ష్యంగా వ్యవహరించిన రేవంత్ సర్కార్.. టెలిమెట్రీల ఏర్పాటుపై ఇప్పుడు హడావుడి చేస్తున్నది. నీటిని ఒడిసిపట్టే చర్యలపై దృష్టిపెట్టకుండా.. నష్టం జరిగాక ప్రకటనలు చేస్తుండటంపై విమర్శలు వస్తున్నాయి. › 2



## బలూచ్‌లో మరో దాడి

పాక్ సైనిక కాన్వాయ్‌పై లిబరేషన్ ఆర్మీ దాడి

90 మంది వరకు మరణించారంటూ ప్రకటన

రైలు హైజాక్ ఘటన మరిచిపోకముందే పాకిస్థాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ మరో దాడికి పాల్పడింది. మిలిటరీ కాన్వాయ్‌పై దాడి జరిపింది. 90 మంది సైనికులు మరణించారని బీఎల్ఏ ప్రకటించగా.. ఐదుగురు చనిపోయినట్టు స్థానిక మీడియా పేర్కొన్నది. › 7

# బూతుపిత..

*రేవంత్!.. నేను, కేటీఆర్ ఇద్దరం పోటీపడుతం. శనీశ్వరుడిలాగా ఈ రాష్ర్టానికి పట్టిన నీ పీడను తొలగించడానికి, నిన్ను దించడానికి పోటీ పడుతం. పదవుల కోసం పోటీ పడం. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు జరగడం కోసం, ప్రజలకు నువ్విచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయించేదాక పోటీపడుతం. నీ ముక్కుపిండి మహాలక్ష్మి కింద మహిళలకు 2500 ఇప్పించేదాక నీ వెంటపడుతం. రైతురుణమాఫీ పూర్తయ్యేదాక వెంటపడుతం. రైతులకు 15 వేలు రైతుబంధు డబ్బులు పడేదాక పోటీపడి నీ వెంటపడుతం.*

కేంద్రాన్ని ఎవరైనా ఏం కోరుతరు? రాష్ర్టానికి ఓ జాతీయ ప్రాజెక్టో, స్పెషల్ ప్యాకేజీనో ఇవ్వాలని కోరుతరు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరుతరు. రైల్వే లైన్లు కోరుతరు. నిధులు కోరుతరు. కానీ, అందగత్తెల పోటీలకు సహకరించాలని కేంద్రాన్ని కోరిండు రేవంత్.

### హరీశ్.. పి(ప)ంచ్ హిట్టింగ్

- బూతుపిత రేవంత్.. తెలంగాణ జాతిపిత కేసీఆర్.
- అడ్డమైన భాషకు, అడ్డగోలు అబద్ధాలకు ఆద్యుడు రేవంతే.
- మేము డాటాను నమ్ముకుంటే ఆయన డర్టీని నమ్ముకున్నడు.
- బూతులు మాట్లాడందే ఆయనకు బువ్వ నోట్లోకి పోదుకావచ్చు!
- అందాల పోటీల్లాగా తిట్ల పోటీలు పెడితే రేవంత్‌రెడ్డికే ఫస్ట్ ప్రైజ్!
- నువ్వు, రాహుల్ సెక్యూరిటీ లేకుండా అశోక్‌నగర్‌కు రండి.. నిరుద్యోగులు మీ వీపులు సాఫ్ చేస్తరు.
- 100 ఎలుకలను తిన్న పిల్లి శాకాహారి అన్నట్టున్నది రేవంత్ యవ్వారం.
- కృష్ణా నీళ్లను కేసీఆర్ ఆంధ్రప్రదేశ్‌కు రాసిచ్చిండట! రేవంత్ నోటికేమన్న హద్దూపద్దూ ఉన్నదా?
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి జూలైలో శంకుస్థాపన జరిగితే, డిసెంబర్‌లో సీఎం అయిన రేవంత్ నేనే తెచ్చిన అంటున్నడు. నవ్వాల్నా.. ఏడ్వాల్నా!
- నేనూ, కేటీఆర్ పదవుల కోసం కాదు.. ప్రజల కోసం, ప్రగతి కోసం పోటీపడుతం.
- మాలో మాకు తగువుపెట్టే దింపుడు కల్లం ఆశలను వదులుకో రేవంత్!
- బీఆర్ఎస్‌లో అందరిదీ ఒకే మాట, ఒకే బాట. మేం కేసీఆర్ సైనికులం.



*వెయ్యి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రకు పోయిందన్న చందంగా రేవంత్‌రెడ్డి తీరు ఉన్నది. ఆయన సర్కారు, కాంగ్రెస్ చేసిన పాపాలను కేసీఆర్‌పై నెట్టేందుకు దుర్మార్గంగా ప్రయత్నిస్తున్నరు. రేవంత్.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చినవ్. ఇప్పుడు అవే అబద్ధాలతో పాలన సాగిస్తున్నవ్. - హరీశ్‌రావు*

# అబద్ధాల మోత

**డాటా లేకనే సీఎం డర్టీ డైవర్షన్**

## రేవంత్‌రెడ్డి బొంకుల్ని చీల్చి చెండాడిన హరీశ్‌రావు

## డాక్యుమెంట్లు, ఆధారాలతో సీఎంకు స్ట్రాంగ్ కౌంటర్

- కాంగ్రెస్ ముసుగులో ఉన్న బీజేపీ మనిషి రేవంత్‌రెడ్డి
- ఆయన అబద్ధాలకు జీఎస్టీ వేస్తే ఖజానా అంతా అటే!
- బూతుల పోటీ అంటూ పెడితే రేవంత్‌కే ఫస్ట్ ప్రైజ్
- కృష్ణా నీళ్లపై అసెంబ్లీలో సీఎం దుర్మార్గపు ప్రచారం
- రాయలసీమ లిఫ్ట్‌పై కొట్లాడి స్టే తెచ్చిందే బీఆర్ఎస్
- చంద్రబాబు ఇంట్లో చేపల పులుసు తిన్న ఉత్తమ్..
- కృష్ణానీళ్లు తీసుకుపోతుంటే చేతులు కట్టుకున్నడు
- మన నీళ్లు కొట్టేసిన ఆదిత్యనాథ్ సీఎం సలహాదారు
- రూ.లక్షన్నర కోట్ల అప్పుతో నువ్వు కట్టిన ప్రాజెక్టేంది?
- రాష్ట్ర అప్పులపై నువ్వు చెప్తున్నది కరెక్టా..? నీ సర్కారు అసెంబ్లీలో పెట్టిన శ్వేతపత్రంలో చెప్పింది కరెక్టా?
- మహానేత చావు కోరుకుంటవా? మనిషివేనా?
- కేసీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పు రేవంత్!
- నాటి కాంగ్రెస్ పాపమే..నేడు తెలంగాణకు శాపం
- ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతోనే సాగు సంక్షోభం
- సీఎంపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్ రావు

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : శాసనసభను అబద్ధాలకు వేదికగా మార్చి వాటికి బ్రాండ్ అంబాసిడర్‌గా రేవంత్ నిలిచారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్ తెలంగాణ జాతిపితగా పేరుతెచ్చుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి బూతు పితగా పేరు తెచ్చుకున్నారని దెప్పిపొడిచారు. అసెంబ్లీ వేదికగా రేవంత్ వాడిన భాష బూతు సినిమాకు స్క్రిప్ట్‌గా ఉన్నదని దుయ్యబట్టారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కుర్రా సత్యనారాయణ, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీ ప్రసాద్‌తో కలిసి హరీశ్ మీడియాతో › 5వ పేజీలో

# ఉచితాలిస్తరు.. జీతాలియ్యలేరా?

## నాడు హామీలు, నేడు బెదిరింపులా?.. కాంగ్రెస్ సర్కారు తీరుపై ఉద్యోగుల మండిపాటు

- ప్రభుత్వ ఉద్యోగులను ఇంత మోసం చేస్తరా?
- హామీలిచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక స్థితి తెల్వదా?
- అధికారం చేపట్టాక మోసం చేద్దామనుకున్నరా?
- కాంగ్రెస్ సర్కారు తీరుపై ఉద్యోగుల మండిపాటు
- 'చేతగాకపోతే దిగిపోండి'.. అంటూ హెచ్చరికలు

**ఉద్యోగులు డీఏలు, పీఆర్సీలు అడగొద్దా?**

**సీఎం రేవంత్ వ్యాఖ్యలపై పెన్షనర్ల జేఏసీ ఆగ్రహం**



'ప్రతి నెల ఒకటో తేదీన జీతాలివ్వడానికే తలప్రాణం తోకకొస్తున్నది. జీతాలు తీసుకుని సేవచేయండి, అదనంగా ఏం కోరికలు కోరకండి. అమ్మిపెడదామన్నా మాదగ్గరేం లేదు. *- రేవంత్* › 13

*రెండు గంటలు ఎక్కువ పనిచేస్తే మరో రెండు ఉచితాలు పెంచుతారే తప్ప, మమ్మల్ని రేవులో ముంచబోరన్న గ్యారెంటీలు ఉన్నదా?*

ఆరు గ్యారెంటీలు ఇస్తరనుకున్నమేగానీ ఆరు డీఏలు పెండింగ్‌లో పెడ్తరనుకోలేదు.

*ప్రజాపాలనంటే ఉద్యోగులను ముంచడమా? ఏరికోరి తెచ్చుకున్న మొగుడు ఎగిరెగిరి తన్నినట్టున్నది!*

మేం కోరికలు కాదు.. హక్కులు అడుగుతున్నం

*- రేవంత్ వ్యాఖ్యలపై ఉద్యోగుల అంతర్మథనం*



## టన్ను ఇసుక 1,800

- సన్నరకానికి ధర ఖరారు
- దొడ్డు ఇసుక రూ.1,600 › 9
- భారీగా ధర పెంచిన ప్రభుత్వం
- రవాణా ఖర్చు వినియోగదారుదే
- హైదరాబాద్‌లో 3 చోట్ల బజార్లు

## 'కుల' కమిటీలో ఫ్రెంచ్ ఆర్థికవేత్త!

- నిపుణుల కమిటీలో చోటు
- ప్రభుత్వ ఉద్దేశమేంటని ప్రశ్నిస్తున్న కుల సంఘాలు › 2



## ఇగ అప్పు చెయ్యి!

- అప్పు చేసి తినే పప్పుకూడుతో రాష్ర్టానికి ముప్పు
- రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయలేకపోయా!
- స్టేషన్ ఘన్‌పూర్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి › 8



**ఘన్‌పూర్‌లో సీఎంకు నిరసన సెగ..**

జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆదివారం జరిగిన బహిరంగసభలో రేవంత్‌కు నిరసన తెలిపిన మహిళా కళాకారులను ఈడ్చుకుపోతున్న పోలీసులు



## ఈ ఏడాది టార్గెట్ లక్షన్నర కోట్ల అప్పు

- బడ్జెట్ రుణాలు సుమారు రూ.80 వేల కోట్లు
- 40 వేల కోట్ల బడ్జెటేతర రుణాలు తీసుకునే ప్లాన్
- భూముల తనఖాతో మరో రూ.30 వేల కోట్లు
- సమీకరించేందుకు రేవంత్ సర్కారు ప్రణాళికలు › 8

# పంట భూములపై మరో పిడుగు

- రంగారెడ్డి జిల్లాలో 821 ఎకరాల భూసేకరణకు సిద్ధం
- రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా నోటిఫికేషన్
- జాబితాలో 113 ఎకరాల అసైన్డ్, భూదాన్ భూములు
- మొండిగౌరెల్లి పారిశ్రామికవాడ కోసమేనన్న ప్రభుత్వం

హైదరాబాద్, రంగారెడ్డి, మార్చి 16 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ సర్కారు పచ్చటి పంట పొలాల్లో మరోసారి పారిశ్రామిక చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నదని విమర్శలు ఎదుర్కొంటున్నది. రంగారెడ్డి జిల్లా మొండిగౌరెల్లి గ్రామంలో పారిశ్రామికవాడ కోసమంటూ భూమి సేకరించేందుకు సర్కారు ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో రైతుల › 2వ పేజీలో



ప్రభుత్వం సేకరించనున్న వ్యవసాయ భూములివే..





